# మణిప్రాస జగన్నాథుడు

పూర్వం షాజహాన్ చక్రవర్తి భారత దేశాన్ని ఏలుతూన్న రోజుల్లో ఆంధ్రదేశంలో జగన్నాథుడు అనే సంస్కృత పండితుడు వుండేవాడు. అప్పట్లో పేరుపొందిన పండితుల్లో ఇతను ఒకడు. తన పాండిత్యాన్ని నోటితో వెల్లడించడమే గాక అనేక ఉద్గ్రంథాలు కూడా వ్రాశాడు. రసగంగాధరం, శృంగార శతకం, అనన్య శతకం మొదలైనవి ఆయన రచించినవే! ఇంతటి గొప్ప కవీశ్వరుడు ఆంధ్రుడు కావడం గొప్ప అదృష్టం!

జగన్నాథుడు ఎంతటి పండితుడో అంతజ్ఞాపక శక్తి కూడా అతనికి కలదు. ఎంత విషయాన్ని అయినా ఇట్టె గుర్తుంచుకునే వాడు.

షాజహాన్ చక్రవర్తికి సంస్కృతం అంటే బహుప్రీతి. సంస్కృత కవులను, పండితులను తన ఆస్థానమునకు పిలిపించి గౌరవించేవాడుట. ఆయన ఆస్థానంలో ఎల్లప్పుడూ సంస్కృత కవిసమ్మేళనం జరుగుతుండేది.

షాజహాన్ గురించి విన్న జగన్నాథుడు ఆయన్ను దర్శించాలని

**ఇందిరాదేవి**

ఢిల్లీకి బయల్దేరాడు ఒకరోజున అలవాటు ప్రకారం తలనిండా స్నానంచేయటానికిగాను యమునా నదికి వెళ్ళాడు. స్నానం చేస్తూ ఒడ్డున ఇద్దరు వ్యక్తులు పోట్లాడుకోవడం చూశాడు. ఆ ఇద్దరు మహమ్మదీయులు. తురక భాషలో తిట్టుకుంటున్నారు తురక భాష జగన్నాథునికి తెలీదు. అయినా వింటూ తన పని తాను పూర్తిచేసుకున్నాడు.

షాజహాన్ ఆస్థానమునకు వెళ్లగానే అక్కడ మళ్ళీ ఆ ఇద్దర్ని చూశాడు. వాళ్ళిద్దరు రాజుతో ఫిర్యాదు చేసుకునేందుకు వచ్చారు. జగన్నాథుడు ఒక పక్కగా నిల్చుని అంతా చూస్తున్నాడు.

ఆ ఇద్దరు వ్యక్తుల్లో ఒకడు జగన్నాథుణ్ణి చూసి, "నాకు సాక్ష్యం ఈ బ్రాహ్మణుడు" అన్నాడు తురక భాషలో.

షాజహాన్ చక్రవర్తి ఆ బ్రాహ్మణుని - అంటే జగన్నాథుని ముందుకు పిలిపించాడు. జగన్నాథునికి ఏమీ అర్థంకాలేదు. అంతా అగమ్యగోచరంగా వుంది.

"మీరు అనేది ఏమిటో నాకు అర్థం కాలేదు మహాప్రభూ" అన్నాడు తెలుగు భాషలో.

అంతా గొల్లున నవ్వారు. పరిస్థితి అర్థంచేసుకున్నాడు చక్రవర్తి.

ఆస్థానంలో వున్న సంస్కృత పండితులకేగాని అందరకూ తెలీదుగా సంస్కృతం! షాజహాన్ సంస్కృతాభిలాషి అయినా ఆయనకుకూడ ఆ భాష బాగా తెలీదు.

సంస్కృతమూ, తురకమూ వచ్చిన ఒక పండితుని పిలిపించాడు.

"అసలుసంగతి ఏమిటి మహాప్రభూ!" అన్నాడు జగన్నాథం.

"ఈ ఇద్దరూ క్రితంరోజు యమునానది ఒడ్డున పోట్లాడుకొంటూంటే మీరు చూశారుట! నిజమేనా?" అని అడిగాడు తర్జుమా వ్యక్తి, రాజుపక్షం వహించి

జగన్నాథుడు ఆ ఇద్దరువ్యక్తుల వైపు పరీక్షగా చూసి 'అవును' అన్నాడు "ఇతడు నిన్ను సాక్షిగా వేసుకున్నాడు! నీకు సమ్మతమేనా?"

"సమ్మతమే!" అన్నాడు జగన్నాథం.


**15 రూపాయలకే రేడియో**

పొందే అవకాశముంది.
(ఆధునికమైన రేడియో పంపిణీ విధానము)

5 మా రేడియో పంపిణీ విధానములో చేరుటకు ముఖ్యమైన కారణములు

★ ఈ పథకములో లాటరీ మాదిరిగా డబ్బుపోదు.
★ అందరికి అందుబాటులో వున్న వాయిదాలు.
★ ప్రతి 50లో 10మందికి చౌకగా రేడియోలు లభించును.
★ ఈ రేడియోలకు ఒకసంవత్సరం గ్యారంటీకలదు.
★ ఆంధ్రదేశంలో మంచి నమ్మకమునకు పేరెన్నికగన్న రేడియో వ్యాపార సంస్థ.

[illegible] సులభముగా రేడియో సమకూర్చుటయే మా ఆశయం

**రేడియో సినీ ఎక్విప్‌మెంట్సు**
గవర్నరుపేట ★ విజయవాడ-2

"అయితే ఎవరు ఏమితిట్టారో, ముందు ఎవరుతిట్టారో చెప్పమంటున్నారు చక్రవర్తిగారు. ఉన్నది ఉన్నట్టుగా నివేదించు" అన్నాడు. తర్జుమా చేసే వ్యక్తి.

జగన్నాథునికి ఆశ్చర్యంవేసి ఒక చిరునవ్వునవ్వి ఊరుకున్నాడు. "నవ్వుతా వెందుకూ?" అడిగాడు రాజు తరఫున.

"వాళ్లిద్దరి పోట్లాట, తిట్లూ విన్నాను గానీ, వాటి అర్థాలు నాకు తెలీవు! నాకు వచ్చినభాషలు తెలుగూ, సంస్కృతం మాత్రమే! ఎవరు ఏమి తిట్టింది ఎలా చెప్ప గలను?" అన్నాడు.

. చక్రవర్తి చిక్కులో పడ్డాడు. "అయితే సాక్ష్యంలేని ఫిర్యాదు..." అంటూ ఏదో అనబోతుండగా, జగన్నాథుడు చటుక్కున అడ్డు వచ్చి "క్షమించాలి. భాష అర్థం గాకపోయినా, వాళ్ళు తిట్టుకున్న సంభాషణ చెప్తాను. దాన్నిబట్టి మీరు ఎవరు దోషో, ఎవరు నిర్దోషో నిర్ణయించండి!" అన్నాడు.

అందరకు ఆశ్చర్యంవేసింది. భాష రాకపోయినా సంభాషణ ఎలా గుర్తుంటుందా అనుకుని వింత పడ్డారు.

"సరే చెప్పు" అని ఆజ్ఞ రాగానే, జగన్నాథుడు ఎవరుముందు ఏం మాట్లాడారో, తరువాత రెండో వ్యక్తి ఏమి మాట్లాడాడో కంఠో పాఠం చేసినట్టు ఒప్పచెప్పాడు.



స్నానంచేస్తూ ఇద్దరు వ్యక్తులు ఒడ్డున పోట్లాడుకోడం చూశాడు జగన్నాథుడు.

వింటున్న ప్రతివారికి నోటంట మాటరాలేదు. పోట్లాడుకున్న ఇద్దరూ నోరుతెరుచుకుని ఆశ్చర్యంగా వింటున్నారు!

ఒకటికి పదిసార్లు పాఠాలు రుబ్బే మనకు రెండు వాక్యాలయినా గుర్తుండదు కదా! అందులో పోట్లాటసంభాషణ అంత గొప్పగా గుర్తుపెట్టుకున్నాడూ అంటే ఆ జగన్నాథుడు ఎంత గొప్పవ్యక్తో ఆలోచించండి. జగన్నాథుడు వినాలని ఆ ఇద్దరూ తిట్టుకోలేదుకదా.

ఫోనురికార్డు పెట్టినట్టు తమ సంభాషణ ఒప్పచెప్పాంటే ఇద్దరూ సిగ్గుతో తలొంచుకుని వాళ్లలో వాళ్లు రాజీపడ్డారు తరువాత.

షాజహాన్ తను పాలిస్తున్న రాజ్యంలో అలాంటి గొప్ప పండితుడు వున్నందుకు ఆనందభరితుడై తన కొలువులో వుండమని అభ్యర్థించాడు. "వచ్చిందే మీ దర్శనానికి!" అన్నాడు జగన్నాథుడు. ఆయన్ను సకల విధాల గౌరవించాడు చక్రవర్తి షాజహాన్!

ఇలాంటి జగన్నాథుడు తెలుగుతల్లి కంఠహారంలో మణిపూస.

కౌంట్ ఆఫ్
మాంట్ క్రిస్టో
ఒక్కొక్క భాగం
వెల రూ. 3 8-0
ఆం. గ్ర. గ్రంథమాల, మద్రాసు.